ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -306 | పేజీలు - 8 | వెల - 03/- | శుక్రవారం20 ఫిబ్రవరి 2026




మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది

ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ



# మానవ అభివృద్ధిలో ఎఐ కీలకం

**న్యూఢిల్లీ పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు.

మిగతా 2లో..

AI IMPACT SUMMIT
भारत 2026 INDIA

# ఉద్యోగాలకు రోడ్‌మ్యాప్

## త్వరలో మరో డీఎస్సీ ప్రకటిస్తాం

## : శాసన సభలో శుభవార్త చెప్పిన నారా లోకేశ్

**సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై చర్చిస్తామన్న మంత్రి**


**తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకలతో పోలిస్తే మన వద్ద వేతనాలు అధికంగా ఉన్నాయన్న మంత్రి**

**సీజనల్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్న నారా లోకేశ్**



**అమరావతి పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**

త్వరలో డీఎస్సీని ప్రకటిస్తామని, అలాగే సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై బోర్డు సమావేశంలో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు.మిగతా 2లో...



# విశాఖలో వేడుకగా 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్'

**భారత దళాలతో పాటు పలు దేశాల నావికాదళాల కవాతు**

**అబ్బురపరిచిన వైమానిక విన్యాసాలు, కమాండోల ప్రదర్శనలు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్**

**వివిధ దేశాల సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి**

**విశాఖపట్నం పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**

'సిటీ ఆఫ్ డెస్టినీ' విశాఖపట్నం సాగర తీరం గురువారం సాయంత్రం అద్భుత ప్రదర్శనలకు వేదికైంది. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ మిలన్ 2026 వేడుకల్లో భాగంగా ఆర్కే బీచ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ నగర పరేడ్ కన్నుల పండువగా సాగింది. భారత నావికాదళ శక్తి సామర్థ్యాలు, వివిధ దేశాల సాంస్కృతిక వైభవానికి ఈ పరేడ్ దర్పణం పట్టింది.మిగతా 2లో...

# ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు అసహనం..



**ఎలాంటి సంస్కృతిని అభివృద్ధి చేస్తున్నామని మండిపాటు!**

**అందరికీ ఉచిత విద్యుత్తును ప్రకటించిన స్టాలిన్ ప్రభుత్వం**

**రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టించుకోకుండా ఉచిత విద్యుత్ ఎలా ఇస్తారన్న సుప్రీం**

**దేశ అభివృద్ధి దెబ్బతింటుందని వ్యాఖ్య**

# అన్నీ తప్పుడు లెక్కలే

## ఏపీ బడ్జెట్ అబద్ధాలు, తప్పుడు లెక్కలమయం అని జగన్ విమర్శ

**సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని ప్రభుత్వంపై ఆరోపణ**

**ఆదాయం బాబు అండ్ కో జేబుల్లోకి వెళుతోందని ఘాటు వ్యాఖ్యలు**

**సొంత ఆదాయాల వృద్ధిలో ఏపీ 22వ స్థానంలో ఉందని వెల్లడి**

**నారా లోకేశ్ పైనా తీవ్ర స్థాయిలో జగన్ ధ్వజం**

**అమరావతి పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజల బడ్జెట్ కాదని, కేవలం చంద్రబాబు భజన, తప్పుడు లెక్కలతో నిండిన మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. "మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే అది చంద్రబాబే. అబద్ధానికి రెక్కలు కడితే అది కూడా చంద్రబాబే" అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలతో ప్రసంగాన్ని ప్రారంభించారు. చంద్రబాబు పాలన "పబ్లిసిటీ పీక్.. పర్ఫామెన్స్ వీక్"మిగతా 2లో...



# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

**దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్**

**ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు**



రాయపూర్,ఫిబ్రవరి 19(ఆర్ఎన్ఎ):

ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత,మిగతా 2లో...

# నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉక్కుపాదం...

**వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశం**

**రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ**

National Human Rights Commission

# మంచి ఫలితాలు సాధించారు

## : రేవంత్ రెడ్డి సహా తెలంగాణ నేతలకు ఖర్గే, రాహుల్ గాంధీ ప్రశంసలు

**ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సమావేశమైన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు**

**భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు తెలిపిన మల్లికార్జున ఖర్గే**

**సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటన**

**న్యూఢిల్లీ పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు 2లో...



# నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

**ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన**

**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొననున్న ముఖ్యమంత్రి**

**అమరావతి పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక పర్యటన చేపట్టనున్నారు. రేపు (ఫిబ్రవరి 20) ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివృద్ధికి, యువతకు నైపుణ్య శిక్షణకు మార్గం సుగమం చేసేలా పలు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలుమిగతా 2లో...



# నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉక్కుపాదం...

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**
తమ పేరును పోలిన పేర్లతో రిజిస్టర్ అయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న నకిలీ సంస్థలు, వ్యక్తులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఇలాంటి సంస్థలపై దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఈ మేరకు తీసుకున్న చర్యలపై రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని గురువారం స్పష్టం చేసింది. ఇటీవల తమ దృష్టికి వచ్చిన ఓ ఘటనను ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉదహరించింది. ఢిల్లీ ప్రభుత్వంతో 2022లో 'నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)' పేరుతో ఓ ఎన్జీవో రిజిస్టర్ అయినట్లు ఫిర్యాదులు అందాయని తెలిపింది. ఆ సంస్థ తమకు నీతి ఆయోగ్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖల గుర్తింపు ఉందని ప్రచారం చేసుకుంటోందని పేర్కొంది. కర్ణాటకకు చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి ఈ సంస్థకు 'స్టేట్ చైర్మన్'గా వ్యవహరిస్తున్నట్లు తేలిందని వెల్లడించింది. ఈ వ్యవహారం తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఇలాంటి మోసపూరిత పేర్లు ప్రజలను గందరగోళానికి గురిచేస్తాయని, ఈ సంస్థలు ఎన్‌హెచ్‌ఆర్‌సీలో భాగమని లేదా తమచే గుర్తింపు పొందాయని భ్రమ కల్పిస్తున్నాయని అభిప్రాయపడింది. ఇది ప్రజల్లో కమిషన్ పట్ల నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా, నిధుల దుర్వినియోగానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో పలుమార్లు హెచ్చరించినా, ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో, అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు, డీజీపీలకు నోటీసులు జారీ చేసింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ పేరును దుర్వినియోగం చేస్తున్న సంస్థలను గుర్తించి, వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయడంతో పాటు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రత్యేకించి, ఢిల్లీలో రిజిస్టరై కర్ణాటకలో కార్యకలాపాలు సాగిస్తున్న సదరు నకిలీ సంస్థపై తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల ఉన్నతాధికారులను ఆదేశించింది.

# అన్నీ తప్పుడు లెక్కలే

(మొదటి పేజీ తరువాయి)
అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను మూడు బడ్జెట్‌లలోనూ గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక లెక్కలన్నీ తప్పుల తడకలేనని జగన్ అంకెలతో సహా వివరించారు. 2024-25లో రూ.1.19 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పి, వాస్తవానికి రూ.94,937 కోట్లు మాత్రమే రాబట్టారని తెలిపారు. పది నెలల్లో రాష్ట్ర ఆదాయ వృద్ధి కేవలం 4.25 శాతమేనని పేర్కొన్నారు. కాగ్ రిపోర్ట్ ప్రకారం, దేశంలోని 23 రాష్ట్రాల్లో సొంత ఆదాయాల పురోగతిలో ఏపీ చివరి నుంచి రెండో స్థానంలో (22వ ర్యాంక్) ఉందని, ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో 2026-27 నాటికి ఆదాయం 45% పెరుగుతుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు.
ప్రభుత్వ అసమర్థత వల్లే రాష్ట్ర ఆదాయం 'బాబు అండ్ కో' జేబుల్లోకి వెళ్తోందని, "దోచుకో.. దాచుకో.. పంచుకో" అనే విధానం అమలవుతోందని జగన్ ఆరోపించారు. అప్పుల వివరాలను బడ్జెట్‌లో చూపించకపోవడం పారదర్శకత లేకపోవడానికి నిదర్శనమన్నారు. మహిళలకు రూ.1,500, నిరుద్యోగ భృతి వంటి హామీలకు నిధుల కేటాయింపు



ఏదని ప్రశ్నించారు.
ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల డబ్బుతో కొలంబో, ఢిల్లీ అంటూ విమానాల్లో తిరుగుతూ క్రికెట్ మ్యాచ్ లు చూస్తూ, స్టేడియాల్లో జల్సాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. "రాత్రికి కొలంబోలో ఉంటాడు, మరుసటి రోజు ఉదయం విజయవాడలో ఉంటాడు... సాయంత్రానికి ఢిల్లీ వెళతాడు... అంతా ప్రైవేటు విమానాలే. దేశంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలా జల్సాలు చేయడం ఎక్కడైనా ఉందా? చంద్రబాబుకు ఒక విమానం, లోకేశ్ కు ఒక విమానం, పవన్ కల్యాణ్ కు ఓ విమానం... అందరూ గాల్లోనే ఉంటారు. క్రికెట్ మ్యాచ్ చూడాలంటే కొలంబోనే వెళ్లాలా... టీవీలో చూస్తే కనపడదా... నేను కూడా టీవీలోనే చూశాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఎవరి హయాంలో ఎంత అప్పు అనేది కాగ్ విడుదల చేసిన లెక్కలు చూసినా కనిపిస్తుందని క్లియర్ గా ఉంటుందని మాజీ సీఎం జగన్ అన్నారు.. 2023-24 కు రాష్ట్రానికి సంబంధించిన అప్పులు మొత్తం రూ. 2, 57, 509 కోట్లు.. చంద్రబాబు దిగితే నాటికి రూ. 3.90 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు.. లెక్కలు ఎంత క్లియర్‌గా ఉన్నా చంద్రబాబు మాత్రం గ్లోబెల్స్ ప్రచారం ఆపరని.. తమకు రూ. 9 లక్షల కోట్లు అప్పులు మిగిల్చి వెళ్లారని ఘోరంగా అబద్దాలు ఆడుతున్నారన్నారు? ఈ ప్రభుత్వం ఈ 20 నెలల కాలంలో చేసిన అప్పులు రూ. 3.17, 448 కోట్లు అని ఆరోపించారు.. వాస్తవాలు ఆధారాలతో కనిపిస్తున్నా బడ్జెట్ డాక్యుమెంట్స్‌తో గేమ్ ఆడుతూనే ఉంటారన్నారు..

# మంచి ఫలితాలు సాధించారు

(మొదటి పేజీ తరువాయి)
ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక
సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# ఉద్యోగాలకు రోడ్‌మ్యాప్

(మొదటి పేజీ తరువాయి)
శాసన సభలో ఎమ్మెల్యేలు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.
ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో చర్చిస్తాం
సమగ్రశిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి జీతాల పెంపుదలపై వచ్చే ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో చర్చిస్తామని, కేంద్రంతోను కూడా సంప్రదిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు.
శాసనసభలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడకుదిటి ఈశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్ల జీతాలు దక్షిణ భారతంలోని తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే ఏపీలోనే అత్యధికంగా ఉన్నాయని అన్నారు. గతంలో 3 నెలలకోసారి జీతాలు ఇవ్వగా, ప్రస్తుతం ప్రతినెలా ఒకటో తేదీన వారికి జీతాలు చెల్లిస్తున్నట్లు చెప్పారు.
సమగ్ర శిక్ష అనేది సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ అని, ఇందులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వెల్లడించారు. అందువల్ల ఏ నిర్ణయం తీసుకున్నా కేంద్రప్రభుత్వ ఆమోదంతోనే తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.
సీజన్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటాం
కర్నూలు జిల్లాలో సీజనల్ హాస్టళ్లు పెంచాలన్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి చేసిన విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, కర్నూలు జిల్లాలో అవసరమైన మేర నూటికి నూరు శాతం సీజనల్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
యువగళం పాదయాత్ర సందర్భంగా ఆలూరు, ఆదోని, మంత్రాలయంలో పర్యటించినపుడు ఆ ప్రాంతం ఎంత వెనుకబడి ఉందో ప్రత్యక్షంగా చూశానని అన్నారు. నంద్యాల, కర్నూలు పార్లమెంటు నడుమ ఎంతో వ్యత్యాసం కనిపించిందని తెలిపారు. నిన్న జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో కర్నూలు పార్లమెంటు పరిధిలో వస్తున్న పరిశ్రమలకు అదనపు ఇన్సెంటివ్స్ ము కూడా ప్రజాప్రభుత్వం ఆమోదించిందని వెల్లడించారు.
ఆ ప్రాంతంలో పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని అన్నారు. గత ఏడాది జరిగిన డీఎస్సీలో కూడా కర్నూలు జిల్లాకు ఎక్కువ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ టీచర్ - స్టూడెంట్ రేషియో అక్కడ తక్కువగా ఉందని అన్నారు. త్వరలో మరో డీఎస్సీ ప్రకటించబోతున్నామని శుభవార్త చెప్పారు. అందులో కర్నూలు పార్లమెంటుపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తామని, ఆ ప్రాంతంలో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు.

**కర్నూలు క్లస్టర్ వర్సిటీని పూర్తి చేస్తాం**
**: గౌరు చరితారెడ్డి ప్రశ్నకు లోకేశ్ సమాధానం**

క్లస్టర్ యూనివర్సిటీకి రూ.139 కోట్లు మంజూరు కాగా
**రూ.55 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడి**
**వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేస్తామన్న మంత్రి నారా లోకేశ్**
కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీకి సంబంధించి రూ.139 కోట్లు మంజూరు కాగా, అందులో 'రూసా' పథకం కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశామని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే విద్యా సంవత్సరంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శాసనసభలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, క్లస్టర్ యూనివర్సిటీలో పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.74.5 కోట్లు అవసరమని తెలిపారు.
ఏ కార్యక్రమం చేసినా క్లస్టర్ బేస్ అప్రోచ్ తో అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. ఇందుకోసం వర్టికల్ - హారిజంటల్ ఇంటిగ్రేషన్ చేపట్టాల్సి ఉందని అన్నారు. అవసరమైన ఎకో సిస్టమ్ ను అక్కడ క్రియేట్ చేయాల్సి ఉందని వెల్లడించారు. కర్నూలు పార్లమెంటు పరిధిలో కూటమి ప్రభుత్వం వచ్చాక పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా స్పెషలైజేషన్ పై దృష్టి సారించడానికి కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు అసహనం..

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఉచిత పథకాలు దేశ ఆర్థిక వృద్ధికి ఆటంకమవుతాయని సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్తు ఇవ్వడం కన్నా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి సారించాలని సూచించింది.
తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వ ఉచిత విద్యుత్తు ప్రకటనపై సర్వోన్నత న్యాయస్థానం సీరియస్‌గా స్పందించింది. వినియోగదారుల ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అందరికీ ఉచిత విద్యుత్ అందించేలా తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో డీఎంకే ప్రభుత్వంపై దాఖలైన పిటిషన్ ను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా ఉచిత విద్యుత్తును ఎలా అందిస్తారని ప్రశ్నించింది.
చాలా రాష్ట్రాల్లో రెవెన్యూ లోటు పెరుగుతోందని... అయినప్పటికే ఉచిత పథకాల పంపిణీ జరుగుతోందని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి ఉచిత పథకాల వల్ల దేశ అభివృద్ధికి విఘాతం కలుగుతుందని వ్యాఖ్యానించింది. సంక్షేమ పథకాల్లో భాగంగా కరెంట్ బిల్లులు చెల్లించలేని వారికి ఉచిత విద్యుత్ అందిస్తామంటే ఒక అర్థం ఉంటుందని... కానీ, మీరు ఆర్థిక స్థాయితో సంబంధం లేకుండా అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని చెబుతున్నారని అసహనం వ్యక్తం చేసింది. ఆహారం, విద్యుత్ ఇలా అన్నీ ఫ్రీగా ఇస్తూ... మనం ఎలాంటి సంస్కృతిని అభివృద్ధి చేస్తున్నామని ప్రశ్నించింది. ఎన్నికలకు ముందే రాష్ట్రాలు ఇలాంటి ఉచిత పథకాలను ఎందుకు తీసుకొస్తున్నాయని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఎన్నికల సమయంలో అన్నీ ఉచితంగా ఇచ్చుకుంటూ పోతే... అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైసా కూడా మిగలదని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# మానవ అభివృద్ధిలోఎఐ కీలకం

(మొదటి పేజీ తరువాయి)
మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

# విశాఖలో వేడుకగా 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్'

(మొదటి పేజీ తరువాయి)
ఈ భారీ పరేడ్‌లో భాగంగా తొలుత భారత నావికాదళ విమానాలు, హెలికాప్టర్లు గగనతలంలో అబ్బురపరిచే విన్యాసాలు చేశాయి. అనంతరం భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్), కోస్ట్ గార్డ్ కంటింజెంట్లు కవాతు నిర్వహించాయి. వీరితో పాటు ఫ్రాన్స్, రష్యా, వియత్నాం, థాయ్‌లాండ్, శ్రీలంక సహా పలు మిత్ర దేశాల నావికాదళ సిబ్బంది, వారి సెరిమోనియల్ బ్యాండ్‌లు ప్రదర్శనలో పాల్గొని ఆకట్టుకున్నాయి.
ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. నేవీ కమాండోలు ప్రదర్శించిన సాహస కృత్యాలు, డ్రోన్, లేజర్ షోలు, చివరిలో బాణసంచా వెలుగులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. వివిధ దేశాల కళాకారులు వారి సంప్రదాయ నృత్యాలతో అలరించారు.
భారత నౌకాదళ శక్తిని ప్రపంచానికి చాటడంతో పాటు, మిత్ర దేశాలతో సముద్ర భద్రతలో సహకారాన్ని, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ పరేడ్‌ను నిర్వహించారు. ఈ అంతర్జాతీయ వేడుకకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో ఆర్కే బీచ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. నిర్వాహకులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)
ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నభాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

(మొదటి పేజీ తరువాయి)
ఈ సదస్సులో భాగంగా ఏపీ ప్రభుత్వం పలు చరిత్రాత్మక ఒప్పందాలకు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ వంటి భవిష్యత్ సాంకేతికతల్లో నైపుణ్యాలు కల్పించేందుకు దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోనుంది. అలాగే, ఏఐ, క్వాంటం టెక్నాలజీలలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు యూనిసీసీ సంస్థతో కలిసి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ సంస్థతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ కోసం ఐఐటీ మద్రాస్‌తోనూ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకోనుంది. ప్రముఖ టెక్ సంస్థ ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై కూడా ఈ సదస్సులో కీలక ప్రకటన చేయనున్నారు. ఉదయం 9:30 గంటలకు జరిగే ప్లీనరీ సెషన్‌లో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, డబ్ల్యూఈఎఫ్ సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి కృత్రిమ మేధస్సు అంశంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందంతో పాటు అరామ్కో, అడోబ్, ఆటోడెస్క్ వంటి కంపెనీల అధిపతులతోనూ ముఖ్యమంత్రి విడివిడిగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చలు జరుపుతారు.
కాగా, ఢిల్లీ పర్యటనకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ సాయంత్రం జైపూర్ వెళ్లనున్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్, ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ వివాహ వేడుకకు హాజరై, రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం జైపూర్ నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకొని ఏఐ సదస్సులో పాల్గొంటారు.

## ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

### నిర్మాణ పనుల్లో వేగం పెంచండి: జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 19 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

జిల్లాలో నిర్దేశించిన గృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తిచేసేలా కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మున్సిపల్ కమిషనర్లు, డీఎల్‌డివోలు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉగాది నాటికి 10,178 గృహాలను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. లక్ష్య సాధనలో భాగంగా వారపు లక్ష్యాలను నిర్దేశించుకుని సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం 374 గృహాలు పూర్తయ్యాయని తెలిపారు. బేస్‌మెంట్, లెంటల్, రూఫ్ లెవెల్‌లలో ఉన్న గృహాలన్నింటినీ ఉగాది నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 కింద మంజూరైన 2,348 గృహాలలో 584 గృహాలకు గ్రౌండింగ్ పూర్తయ్యిందని, మిగిలిన 1,630 గృహాలకు ఫిబ్రవరి నెలాఖరులోగా శాతం వంద గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. చెంచు కాలనీల్లో పియం జన్మన్ పథకం కింద మంజూరైన 556 గృహాలలో 302 గృహాలు గ్రౌండింగ్ అయ్యాయని, మిగిలిన 254 గృహాలకు కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి మంజూరైన 26,609 యూనిట్లలో 12,616 పూర్తి కాగా, బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న 3,409 యూనిట్లను వేగవంతం చేయాలని, ఇంకా ప్రారంభం కాని 8,679 యూనిట్లకు గ్రౌండింగ్ చేపట్టి మార్చి 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద మంజూరైన 12,715 గృహాలలో 8,112 పూర్తయ్యాయని, మిగిలిన 4,603 గృహాలకు సంబంధించిన ఖాతా వివరాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పేదల గృహ నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అధికారి బాధ్యతగా తీసుకుని సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## పంచాయతీ కార్యదర్శులపై

# చర్యలేవీ..!

### సుమారు రూ.4 లక్షల పెన్షన్ సొమ్ము ప్రభుత్వ ఖజానాకు చేరకుండానే స్వాహా..

### కొంతమంది సిబ్బంది కుమ్మక్కై ఎంజాయ్ చేశారని ఆరోపణ..



**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 19 - (రిపబ్లిక్ న్యూస్) -**

మదనపల్లి :- గాలివీడు మండల కేంద్రంలో పెన్షన్ల పంపిణీ వ్యవహారంలో తీవ్ర అవకతవకలు జరిగాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. దాదాపు ఆరు నెలలుగా సుమారు రూ.4 లక్షల పెన్షన్ సొమ్మును ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా, కొందరు పంచాయతీ కార్యదర్శులు కుమ్మక్కై తమ వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకున్నారని విమర్శలున్నాయి. డీపీఓ, డీఎల్‌పీఓ, ఎంపీడీవో పర్యవేక్షణలో ప్రతి నెల 1వ తేదీన లబ్ధిదారులకు పెన్షన్లు చెల్లించాల్సి ఉంటుంది. అయితే మరణించిన వారు, గ్రామంలో లేని లబ్ధిదారుల పేర్లపై మిగిలిపోయే సొమ్మును అదే నెలలో ప్రభుత్వ ఖాతాలో జమ చేసి, తదుపరి నెల తిరిగి విత్‌డ్రా చేసుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి వాటిని పట్టించుకోకుండా భారీ మొత్తంలో నిల్వ ఉంచి వాడుకుంటున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఉన్నతాధికారుల




నుంచి ఒత్తిడి వచ్చినప్పుడు మాత్రమే కొంత సొమ్మును జమ చేస్తున్నారని, నెలవారీ తనిఖీల సమయంలో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. గతంలో కేవలం రూ.500 దుర్వినియోగం చేసిన కార్యదర్శులను సస్పెండ్ చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేస్తూ ప్రస్తుతం రూ.5 లక్షల వరకు వాడుకున్నారనే ఆరోపణలున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపితే నిజాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కొంత మంది నిక్కాసైనా అధికారులు తాజాగా మీడియాకు వివరిస్తూ పెన్షన్ పంపిణీలో లెక్కల ప్రకారం రూ.6.50 లక్షల సొమ్ము ఖజానాకు చేరలేదని గాలివీడు మండల కేంద్రంలో సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీలో సిబ్బంది చేతివాటం ప్రదర్శించిన ఘటన వెలుగుచూసిందని అరవీడు గ్రామంలో 2025-26 ఆగస్టు, అక్టోబరు, నవంబరు, డిసెంబరు, జనవరి మాసాల మిగిలిన రూ.4.08లక్షలు, గోపనపల్లె గ్రామంలో 2021-22 జనవరి నుంచి 2025-26 జనవరి వరకు రూ.2.46లక్షలు ప్రభుత్వ ఖజానాకు జమ కాలేదని ప్రతినెలా 13 తేదీల్లో పెన్షన్లు పంపిణీ, మిగిలిన సొమ్ము 4,5 తేదీల్లో పంచాయతీ కార్యదర్శి సమక్షంలో బ్యాంకులో జమ చేయాల్సి ఉంటుందని కానీ సిబ్బంది మిగిలిన సొమ్మును ఇష్టానుసారం వాడేస్తున్నారని చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారని ఒక అధికారి మీడియాకు తెలిపారు..

## ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో

# ప్రజల సంతృప్తి పెంపుపై ప్రత్యేక దృష్టి

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర, ఐగాట్ కర్మయోగి, డాక్యుమెంటేషన్ అప్లోడ్‌పై కలెక్టర్ జిల్లా కలెక్టర్ సమీక్ష

**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 19 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**




ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా అధికారులు సమగ్రంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ పర్సెప్షన్, స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర, డాక్యుమెంటేషన్ అప్లోడ్, ఐగాట్ కర్మయోగి, అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ శాఖలకు కేటాయించిన పారామీటర్లలో ప్రజల సంతృప్తి శాతం తక్కువగా ఉన్న అంశాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని, అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత పాటిస్తూ సమయానికి నాణ్యమైన భోజనం, త్రాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ప్రతి పారామీటర్‌కు ప్రభుత్వం మార్కులు కేటాయించిన నేపథ్యంలో ఏ అంశంలోనూ నిర్లక్ష్యం చేయకుండా నిరంతర పర్యవేక్షణ ద్వారా అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. జిల్లాలోని 12 బీసీ సంక్షేమ వసతి గృహాలు, 9 సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో కేటాయించిన 15 పారామీటర్లలో మెరుగుదల తీసుకువస్తే విద్యార్థుల్లో గణనీయమైన మార్పు కనిపిస్తుందని తెలిపారు. వసతిగృహాల్లో మెరుగైన వసతులతో పాటు విద్యార్థులకు సమయానికి వేడి భోజనం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలు, 35 ప్రభుత్వ ఆసుపత్రులు, 28 పాఠశాలలు, 41 రేషన్ దుకాణాలు, 13 బస్ స్టేషన్లలో ప్రజల సంతృప్తి తక్కువగా ఉన్నట్లు నివేదికలు వెల్లడించినందున సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

**స్వర్ణాంధ్రస్వచ్ఛఆంధ్రపై ప్రత్యేక దృష్టి**

స్వర్ణాంధ్రస్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల "జీరో లిట్టర్ గవర్నెన్స్" పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కార్యాలయంలో 2026 సంవత్సరానికి సంబంధించి మాసానుసార నినాదాలను బోర్డులపై ప్రదర్శించాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణాల్లో కంపోస్ట్ పిట్లు త్రవ్వడం, డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయడం, వ్యర్థాలను వినియోగదాయక వస్తువులుగా మార్చే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆత్మకూరు, బనగానపల్లె, నంద్యాల బస్ స్టేషన్ల నిర్వహణ సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ ఇచ్చి, ఈ-హెల్త్ సేవలపై దృష్టి సారించాలని సూచించారు. రైతు బజార్లలో పరిశుభ్రత పాటిస్తూ కంపోస్ట్ పిట్లు ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీల్లో గుంతల రహిత రహదారులు ఉండేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. ఈనెల 21వ తేదీన స్వర్ణాంధ్రస్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఐగాట్ కర్మయోగి కోర్సులు, ఈ-డాక్యుమెంటేషన్ అప్ లోడ్ పై చర్యలు తీసుకోండి. ఐగాట్ ప్రభుత్వ కర్మయోగి ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉన్న కోర్సులను ప్రతి ఉద్యోగి పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సిఎఫ్ఎంఎస్ ఐడి కలిగిన ప్రతి ఉద్యోగి కనీసం 40 కోర్సులు పూర్తి చేయాలని, లేకపోతే వార్షిక ఇంక్రిమెంట్లను నిలిపివేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు. ఈపిటిఎస్‌కు సంబంధించిన ప్రతి దస్త్రాన్ని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల్లో కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లలో పురోగతి సాధించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ముగ్గురికి గాయాలు




**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 19 రిపబ్లిక్ న్యూస్** ఎదురుదులుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు గాయపడిన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. మదుకూరు, కందూరు ప్రధాన రహదారిలో మదుకూరు దాటగానే మార్గమధ్యంలో రెండు స్కూటర్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో స్కూటర్ రిస్టులు ముద్దేపల్లి బాలసుబ్రమణ్యం ముత్తుకూరు రమేష్ ఆరడుగుంట జయ కుమారులు తీవ్రంగా గాయపడ్డారు వారిని గుర్తించిన స్థానికులు 108 వాహనం ద్వారా చౌడేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇక్కడ వారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మదనపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించారు.

## నిర్వాసితులకు రూ.10.74 కోట్ల చెల్లింపు

### కదిరిగేట్ ఫ్లైఓవర్ పనులకు వేగం

### సత్య కుమార్ పారదర్శకత పాలనకు నిదర్శనం... హరీష్ బాబు వ్యాఖ్య

**శ్రీ సత్య సాయి ప్రతినిధి,**
**ఫిబ్రవరి 19,(రిపబ్లిక్ న్యూస్):**




ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ధర్మవరం అభివృద్ధికి అత్యంత కీలకమైన కదిరి గేట్ ఫ్లైఓవర్ నిర్మాణం గతంలో జరిగిన నిర్లక్ష్య పాలన కారణంగా నిలిచిపోయిందని, ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలకుల నిర్లక్ష్యంతో నిర్మాణ పనులు తీవ్రంగా ఆలస్యమయ్యాయని ఆయన విమర్శించారు. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేస్తానని మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రజలకు హామీ ఇచ్చారని, గెలుపొందిన తరువాత ఆ హామీని నిలబెట్టుకుంటూ బాధితులకు పూర్తి న్యాయం చేయడం ప్రారంభించారని హరీష్ బాబు తెలిపారు. ఆ హామీ అమలులో భాగంగా 20252026 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.10,74,43,588 రూపాయలను నిర్వాసితులకు ప్రభుత్వం జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ చూపుతున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ మొత్తం (20252026): రూ.10,74,43,588 చెల్లింపులతో నిర్వాసితుల సమస్యలు పరిష్కార దిశగా అడుగులు పడగా, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి పట్ల మంత్రి సత్య కుమార్ యాదవ్ చూపుతున్న నిబద్ధత ప్రజలకు నమ్మకం కలిగిస్తోందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ అభివృద్ధి పథంలో ధర్మవరంను ముందుకు తీసుకెళ్తున్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. అభివృద్ధి, న్యాయం, పారదర్శకత అనే లక్ష్యాలతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, సోమ్లా నాయక్, భాస్కర్ రెడ్డి, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ పంపింగ్ కోసం రూ.3.50 కోట్లు మంజూరు

### మంజూరు చేయించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల


**అనంతపురం హెచ్ ఎల్ సి,**
**ఫిబ్రవరి 19,(రిపబ్లిక్ న్యూస్):**



పీఏబీఆర్ డ్యామ్ లో రా వాటర్ పంపింగ్ కోసం అత్యవసరంగా మోటార్ మరమ్మతులకు, కొత్త మోటార్ ఏర్పాటుకు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.3.50 కోట్లను మంజూరు చేయించారు. పీఏబీఆర్ డ్యామ్ లో రా వాటర్ పంపింగ్ కోసం రెండు మోటార్లు ఉన్న స్థానంలో ఒక మోటార్ పూర్తిగా చెడిపోయి, ఒక మోటార్ తోనే పంపింగ్ చేయడం జరుగుతోంది. అత్యవసర పరిస్థితుల్లో మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో రూ.3.50 కోట్లను మంజూరు చేయించారు. ఈ మేరకు పీఆర్,ఆర్ శాఖ ద్వారా ఎన్ఎస్ఆర్డిడబ్ల్యుఎస్పి కింద ప్రత్యేక మరమ్మతుల కింద రూ.3.50 కోట్లను మంజూరు చేయడం జరిగిందని పరిపాలన అనుమతులు మంజూరు చేశారు.

**పీఏబీఆర్ డ్యామ్ లో రా వాటర్ పంపింగ్**

ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తాగునీరు, సాగునీరు అందించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పీఏబీఆర్ డ్యామ్ లో రా వాటర్ పంపింగ్ కోసం రూ.3.50 కోట్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. పీఏబీఆర్ డ్యామ్ లో రా వాటర్ పంపింగ్ కోసం అత్యవసరంగా మోటార్ మరమ్మతులకు, కొత్త మోటార్ ఏర్పాటుకు రూ.3.50 కోట్లను మంజూరు చేయించడం పట్ల రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## బీజేపీ కార్యాలయానికి స్థలం కేటాయించాలని వినతి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు బీజేపీ నేతల వినతి పత్రం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 19)**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించాలని పార్టీ నాయకులు కోరారు. గురువారం బీజేపీ నాయకులు మద్దిలేటి యాదవ్, పూల రంగస్వామి, మహిళా నాయకురాలు మాలతి కలిసి కర్నూలు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ నెంబర్ 340 రెవిన్యూ శాఖ ప్రకారం గుర్తింపు పొందిన జాతీయ పార్టీలకు ఒక ఎకరా భూమి కేటాయించాలని ఆదేశాలు ఉన్నాయని వారు తెలిపారు. ఈ మేరకు కర్నూలు జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం అనుకూలమైన రెవిన్యూ భూమిని ఒక ఎకరా కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సందడి సుధాకర్, రామాంజనేయులు, మదన్ మోహన్ ఆచారి, లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడువు తీరాక అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు

**కమిషనర్ పి. విశ్వనాథ్ హెచ్చరిక రెడ్ పెయింట్‌తో 'బిపియస్-2025' గుర్తులు, మిగిలిన 11 వేల నోటీసులు వెంటనే జారీ చేయాలి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 19)**
కర్నూలు నగర పరిధిలో అక్రమ లేఅవుట్లు, అనధికార నిర్మాణాలపై గడువు ముగిసిన తర్వాత కఠిన చర్యలు తీసుకోనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ స్పష్టం చేశారు. ఎల్ఆర్‌యస్ బిపియస్ అమలు పురోగతిపై పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయాల వారీగా దరఖాస్తుల స్థితి, నోటీసుల జారీ, వసూళ్ల పురోగతిపై ఆయన ఆరా తీశారు. ఇప్పటివరకు 20 వేల అనధికార నిర్మాణాలను గుర్తించగా, కేవలం 9 వేల నోటీసులు మాత్రమే జారీ చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన 11 వేల నోటీసులు తక్షణమే జారీ చేయాలని ఆదేశించారు. అలాగే గుర్తించిన అనధికార నిర్మాణాలపై రెడ్ పెయింట్‌తో స్పష్టంగా "బిపియస్-2025" అని గుర్తులు వేయాలని సూచించారు. బిపియస్ గడువు వచ్చే నెల 11తో ముగుస్తుందని పేర్కొంటూ, ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా నిబద్ధతతో విధులు నిర్వహించాలని సిబ్బందికి హితవు పలికారు. తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై తాను క్షేత్రస్థాయిలో అకస్మిక తనిఖీలు చేపడతానని, నోటీసుల జారీలో నిర్లక్ష్యం కనబడితే సంబంధిత అధికారులను బాధ్యుల్ని చేస్తామని స్పష్టం చేశారు.
ఎల్ఆర్‌యస్ కింద 2,501 దరఖాస్తుల ద్వారా రూ.11.84 కోట్లు, బిపియస్ కింద 912 దరఖాస్తుల ద్వారా రూ.1.92 కోట్లు నగరపాలక సంస్థకు జమయ్యాయని వెల్లడించారు. అయితే నగర పరిధిలో 360కు పైగా అనధికార లేఅవుట్లు ఉన్నాయని, వాటిలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. నగర ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ సిటీ ప్లానర్ వై. వెంకటరమణ, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సాయి బాలాజీ హైస్కూల్లో నూతన భవనాన్ని ప్రారంభించిన ముక్కా వరలక్ష్మి.







**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 19 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు పట్టణంలోని కామిశెట్టి నగర్ శ్రీ సాయి బాలాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో నూతన భవనాన్ని గురువారం కుడా చైర్మన్ రైల్వే కొడురు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ముక్కా రూపానందరెడ్డి, సతీమణి ముక్కా వరలక్ష్మి, అయన తనయుడు ముక్కా విశాలరెడ్డి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగినది, కరస్పాండెంట్ పోకల బాబు, డైరెక్టర్ ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగినది,ముందుగా స్కూల్ యాజమాన్యం ముక్కా వరలక్ష్మి ముక్కా విశాల్ రెడ్డి లకు ఆహ్వానం పలికి పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగినది ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను అభ్యశించడానికి సౌకర్యవంతమైన, విశాలమైన భవనాలు ఎంతైనా అవసరమని,
ఈ ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మెరుగైన అత్యంత ప్రమాణాలు కలిగిన విద్య అవసరమని అవి శ్రీ సాయి బాలాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో మెండుగా ఉన్నాయని, విద్యార్థుల ఉత్తీర్ణత ను చుస్తే తెలుస్తోందని ఈ విషయంలో స్కూల్ అధ్యాపకులను, యాజమాన్యం ను ఈ సందర్భంగా అభినందించకు తప్పదని, వారికీ హృదయపూర్వక అభినందనలు ఆమె తెలియ జేశారు,ఇంత మంచి
ఆధునిక వాతావరణంలో విద్యార్థులు చదువుకోవడం ద్వారా ఉత్తమ ప్రతిభనుసాధిస్తూ మంచి ఫలితాలు సాధిస్తారని ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు .శ్రీ సాయి బాలాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన, ఆధునిక విద్యను అందిస్తుందని పిల్లలు ఇక్కడ ఎటువంటి స్ట్రెస్ లేకుండా నాణ్యమైన విద్యను పొందగలరని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పలువురు నాయకులు హై స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## బత్యాల నందగోపాల్ పార్థివ దేహానికి నివాళులర్పించిన విశ్వనాథ నాయుడు.





**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 19 రిపబ్లిక్ న్యూస్.**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్రాయుడు సోదరుడు రైల్వే కోడూరు మండలం లక్ష్మీ గారి పల్లి గ్రామస్తుడు బత్యాల నందగోపాల్ గురువారం మృతి చెందారు విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడుతూ నందగోపాల్ అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటుని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు, బత్యాల చెంగల్రాయుడిని ఆయన సోదరుని కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని



సంతాపాన్ని తెలియజేశారు,ఈ కష్ట కాలంలో తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు నందగోపాల్ కు వయస్సు సుమారు 70 సంవత్సరాలు ఉండవచ్చని ఆయనకు కొడుకు కూతురు ఇద్దరు పిల్లలు ఉన్నారు ఆయన మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆయన అన్నారు, బత్యాల నందగోపాల్ మరణ వార్త తెలుసుకున్న పుల్లంపేట కు చెందిన రాష్ట్ర అంబేద్కర్ మిషన్ గౌరవాధ్యక్షులు జల్లి బాల కుమార్, పుల్లంపేట మండలం రెడ్డిపల్లి పంచాయతీ సర్పంచి మురళీధర్ రెడ్డి ఆయనకు నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పులెల రమేష్ బాబు, రాష్ట్ర ఖాదీ పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి, నందగోపాల్ కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనకు నివాళులర్పించారు

## "స్వర్ణభూమి నుండి బుద్ధభూమి" అని చేపట్టిన 30 రోజుల 3వ దమ్మ పాదయాత్ర



**ఆందోల్ నియోజకవర్గం**
**ప్రతినిధి ఫిబ్రవరి 19 రిపబ్లిక్ న్యూస్**
ఈరోజు రామచంద్రాపురంలో థాయ్‌లాండ్, భారత బౌద్ధ భిక్షువులకు అంజలి ముద్రలతో ఘన స్వాగతం పలకడం జరిగింది. భిక్షువులను గౌరవపూర్వకంగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎస్కార్ట్ చేసి, భిక్షువులు బాబా సాహెబ్‌కు పుష్పమాలలు, పుష్పార్చన చేసి సత్కరించడం జరిగింది.. ఆ తర్వాత అందరం కలిసి శాంతి సందేశాలు అల్లుకుని, డీమార్ట్ వరకు పాదయాత్రలో చేరి భిక్షువులను వెంబడి నడవడం జరిగింది. ఈ ఉత్సాహవంతమైన స్వాగతం, బౌద్ధ ఐక్యతను ప్రతిబింబించడంతో పాటు, ప్రపంచ శాంతి కోసం కాలాబురాగి, కర్ణాటక బయలుదేరి నుంచి మార్చి 1న నాగార్జునసాగర్ లోని బుద్ధవనంలో సమాప్తి చేసే ఈ 30 రోజుల ఆధ్యాత్మిక యాత్రకు స్థానిక స్థాయిలో ఉద్దీపన కల్పించింది. ఈ కార్యక్రమం లో సుంకు వినయ్ కుమార్, సుంకు రాజేందర్, కావాలి సంజీవ, పడమటి శ్రీశైలం, కావలి నాగేష్, సుంకు నరసింహ, సుంకు సాయి, నందిగామ రాజేష్, కావలి సంజీవ కుమార్, కావలి నాగేష్, ఎడ్ల రమేష్, సుంకు అరుణ్, బల్ల దశరథ్, ఉప్పరి జనార్ధన్, శంకర్, యాదగిరి,మందపల్లి ప్రశాంత్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి వచ్చిన కొందరు ాాఎ స్కాలర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాత రుసుముల ప్రకారమే ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలి :మంత్రి టీజీ భరత్

### పెంచిన ఫీజుల అమలుకు తాత్కాలిక బ్రేక్ వ్యాపారస్తులకు ఊరట



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 19)**
కర్నూలు నగరంలోని వ్యాపారస్తులకు ఊరట కలిగించేలా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజులను పాత రుసుముల ప్రకారమే చెల్లించాలని మంత్రి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఇటీవల పెంచిన ట్రేడ్ లైసెన్స్ ఫీజును ఇప్పుడే అమలు చేయవద్దని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది పాలకవర్గం తీసుకున్న ఫీజు పెంపు నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, బలవంతపు వసూళ్లు చేయొద్దని మంత్రి స్పష్టం చేశారు. వ్యాపారస్తులపై అదనపు భారం పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అందువల్ల వ్యాపారస్తులు పాత ఫీజుల ప్రకారమే ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలని మంత్రి టీజీ భరత్ సూచించారు.

## కర్నూల్ మెడికల్ కాలేజీకి గ్రాస్ కటింగ్ మిషన్ విరాళం

### రూ.85 వేల విలువైన యంత్రాన్ని పూర్వ విద్యార్థుల క్రికెట్ అసోసియేషన్ అందజేత



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 19)**
కర్నూల్ మెడికల్ కాలేజీ గ్రౌండ్ నిర్వహణకు ఎంతో అవసరమైన గ్రాస్ కటింగ్ మిషన్‌ను పూర్వ వైద్య విద్యార్థుల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విరాళంగా అందజేశారు. రూ.85 వేల విలువైన ఈ యంత్రాన్ని డా. మోహన్ రెడ్డి, డా. రాజయ్య, డా. శారదలు కలిసి కాలేజీకి అందించారు.
కాలేజీ గ్రౌండ్ సంరక్షణకు ఈ మిషన్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ, పూర్వ విద్యార్థుల క్రికెటర్ అసోసియేషన్, ఫ్యాకల్టీ, స్పోర్ట్స్ కమిటీ వైద్యులు ముందుకు రావడం అభినందనీయమని ఏడిఎంఈ & కాలేజీ ప్రిన్సిపల్ డా. కే. చిట్టి నరసమ్మ తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరాములు, పూర్వ విద్యార్థుల క్రికెటర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రవి కళాధర్ రెడ్డి, డా. రజనీకాంత్, డా. జానకిరామ్, డా. తిలక్ మహేష్, కాలేజీ స్పోర్ట్స్ కమిటీ వైస్ చైర్మన్ డా. విద్యాసాగర్, సభ్యులు డా. ప్రవీణ, డా. విజయ్ శంకర్, డా. మహేశ్వర్ రెడ్డి తదితరులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా తన వంతు సేవా కార్యక్రమాలు చేస్తున్న అహమద్ అలీ ఖాన్

### వైయస్సార్ పార్టీ కర్నూలు సిటీ ప్రెసిడెంట్



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 19,**
**(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
గురువారం రోజున,కర్నూల్ టౌన్ నగర వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు అహమ్మద్ అలీ ఖాన్ నుండి అన్ని కులాలకు మతాలకు అతీతంగా కొన్ని సంవత్సరాలుగా కొన్ని మసీదులకు ఒక పొద్దు వదలడానికి చల్లని నీటి సదుపాయం కల్పించిన అహమ్మద్ అలీ ఖాన్ కి అభినందనలు తెలిపిన కొంతమంది ముస్లిం ప్రజలు మరియు అన్ని కులాలకు సంబంధించిన వాళ్ళు వారిని అభినందిస్తున్నారు కులమత బేధాలు లేని వ్యక్తి ఇలాంటి నాయకుడు ప్రజలకు చాలా అవసరమని నగర ప్రజలు కోరుతున్నారు

# రేగుంట గ్రామంలో వివోఏ ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి

**మల్లాపూర్ ఫిబ్రవరి 19 (రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో నిర్వహించిన వివోఏ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయి. గ్రామంలోని మహిళా సంఘాలు పాల్గొని గ్రామపంచాయతీ ఆవరణలో ఓటింగ్ నిర్వహించగా గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఉద్యోగం నుండి తొలగించిన సరితకు గ్రామంలోని ఇతర మహిళ (తాత్కాలిక )కు ఓటింగ్ నిర్వహించారు. ప్రారంభంలో నుంచి కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొన్నప్పటికీ చివరకు గ్రామ పంచాయతీ పాలకవర్గం పర్యవేక్షణలో ఓటింగ్ సజావుగా కొనసాగింది. ఓట్ల లెక్కింపులో ఇనుగుర్తి సరితకు అత్యధిక ఓట్లు మహిళా సంఘాల వారు వేశారు. ఓటింగ్ అనంతరం సరితకు మహిళా సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి మహిళా సంఘాల బలోపేతశీ కోసం కృషి చేస్తానని సరిత హామీ ఇచ్చారు. పూర్తి నాటకీయ పరిమాణంలో కొనసాగిన ఈ ఎన్నిక ద్వారా తిరిగి వివోఏ గా నియమిస్తారని పూర్తి ఆశతో ఉన్నారు. రెండు సంవత్సరాలుగా న్యాయం కోసం పోరాడుతున్న సరితకు మహిళా సంఘ సభ్యులు అందరూ అండగా నిలిచి తనకు ఓటేసిన గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు రుణపడి ఉంటానని అన్నారు. ఇదిలా ఉండగా గత రెండు సంవత్సరాల నుండి మహిళా సంఘాలకు బ్యాంకు





లావాదేవీలు కానీ ఇతర మహిళా సంఘాల సమావేశాలు కానీ జరగలేదని కొందరు అధికార పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీకి సహకరిస్తున్నది అనే అభియోగం మోపి వివోఏ ఉద్యోగం నుండి దూరం పెట్టడంతో మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వం నుండి అందవలసిన రాయితీలు బ్యాంకు లావాదేవీలు నిలిచిపోయాయని గ్రామస్తులు వాపోయారు. ఇదిలా ఉండగా నిరుపేద మహిళ ఇనుగుర్తి సరిత పై అధికార పార్టీకి చెందిన గ్రామ వ్యక్తి కక్షపూరితంగా పిడి ఆఫీస్ నుండి జాయినింగ్ ఆర్డర్ వచ్చిన తర్వాత అట్టి ఆర్డర్ ను రద్దు చేయించి వేరే మహిళను నియమించడానికి ప్రయత్నించడంతో సరిత గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద 17 రోజులపాటు మౌన దీక్ష చేపట్టారు. జగిత్యాల జిల్లాలోని బీసీ సంఘాలు మహిళా సంఘాలు మద్దతును ప్రకటించారు. ఇనుగుర్తి సరితకు న్యాయం చేయాలని గ్రామంలోని సభ్యులు పూర్తి మద్దతును తెలిపారు. ఇదే సమయంలో సర్పంచ్ ఎన్నికల కోడ్ మూలంగా దీక్షను విరమించారు. దీంతో దీక్ష చేస్తున్న సమయంలో తాత్కాలికంగా నియమించిన మహిళ ఉద్దేశపూర్వకంగా మహిళలకు ఇందిరమ్మ కానుకగా చీరల పంపిణీ సమయంలో మహిళా సంఘాల సభ్యుల నుండి సంతకాలు సేకరించి అధికారుల నుండి ఆర్డర్ తీసుకోవడానికి ప్రయత్నించిందని ఆ సంతకాలు చీరల కోసమే కానీ ఆమె నియామకం కోసం కాదని మహిళా సంఘాల సభ్యులు తెలిపారు. చూద్దాం ఈ ఓటింగ్ ద్వారా అయినా అధికారులు స్పందించి ఇనుగుర్తి సరిత అనే మహిళను తిరిగి ఈవో ఏ గా నియమిస్తారా లేదా అధికార పార్టీ నాయకులకు తలొగ్గుతారా అనేది వేచి చూడాలి. ఇట్టి ప్రక్రియ గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యుల సమక్షంలో నిర్వహించారు.

# మృతి చెందిన నాయకుడికి నివాళి అర్పించిన తోపుదుర్తి

**అనంతపురం రూరల్ ( క్రైమ్), ఫిబ్రవరి 19,(రిపబ్లిక్ న్యూస్)**

సోములద్దోడి పంచాయతీ ఉప సర్పంచ్ పాములరాయి కలిమిశెట్టి నాగముని అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గం రూరల్ మండలం సోములద్దోడి పంచాయతీ ఉప సర్పంచు పాములరాయి కలిమిశెట్టి వెంకటరమణ గారి తండ్రి కలిమిశెట్టి నాగముని అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాములరాయి గ్రామానికి చేరుకుని వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరలని దేవున్ని ప్రార్థించారు. కలిమిశెట్టి నాగముని గత వైసిపి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు.

**బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి**

అనంతపురం రూరల్ మండలం ఇటుకులపల్లి గ్రామానికి



మృతి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడికి నివాళు లర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి


చెందిన బండారు శ్రీనివాసులు నగరంలోని మార్క్ ఆసుపత్రిలో గుండె చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి గుండె చస్రా చికిత్స పొందుతున్న శ్రీనివాసులను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోరారు. ధైర్యంగా ఉండాలని తోపుదుర్తి భరోసా కల్పించారు



మార్క్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితున్ని పరామర్శించిన తోపుదుర్తి

# బ్రహ్మోత్సవాల ముందస్తు సంసిద్ధతలో భాగంగా అహోబిలం ఆలయంలో మాక్ డ్రిల్ నిర్వహణ

## ఆళ్లగడ్డ డిఎస్పి కె. ప్రమోద్ ఆధ్వర్యంలో సమగ్ర అత్యవసర సన్నద్ధత ప్రదర్శన





**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 19 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన అహోబిలంలో త్వరలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల దృష్ట్యా భక్తుల భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని గురువారం సమగ్ర మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆళ్లగడ్డ సబ్-డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య విభాగాలు, ఆలయ సిబ్బంది సమన్వయంతో ఈ అత్యవసర సంసిద్ధత కార్యక్రమం చేపట్టారు.

ఈ మాక్ డ్రిల్‌లో అగ్ని ప్రమాదం, తొక్కిసలాట పరిస్థితులు, వ్యక్తిగత భద్రతా ముప్పులు వంటి వివిధ అత్యవసర పరిస్థితులను ప్రతిరూపిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. అనుకోని సంఘటనలు చోటుచేసుకున్న సమయంలో శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలి, ఎలాంటి చర్యలు వెంటనే చేపట్టాలి, బాధ్యతలు ఎలా పంచుకోవాలి వంటి అంశాలను ప్రాయోగికంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. అప్రమత్తత, వేగవంతమైన ప్రతిస్పందన, అంతర్-విభాగ సమన్వయం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు వంటి సున్నిత వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే రెస్క్యూ విధానాలను ప్రదర్శించారు. వైద్య బృందాలు ప్రథమ చికిత్స చర్యలను ప్రత్యక్షంగా చూపించి, అత్యవసర పరిస్థితుల్లో బాధితులను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తక్షణంగా తరలించే విధానాలను వివరించాయి. బ్రహ్మోత్సవాల సమయంలో భారీగా భక్తులుతరలివచ్చేఅవకాశముండటంతో, వారి రక్షణకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిఎస్పి కె. ప్రమోద్ సూచించారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా విపత్తు నిర్వహణలో శాఖల సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు, ఏదైనా అత్యవసర పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సన్నద్ధతను పరీక్షించారు. మాక్ డ్రిల్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎంఆర్ఓ జ్యోతి రత్న కుమారి, ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ బి.వి. రమణ, టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. యుగంధర్, సబ్-డివిజన్ ఎస్ఐలు, హైవే సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, వైద్య బృందాలు,ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలి

**జాయింట్ కలెక్టర్, అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్**

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 19,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలని జాయింట్ కలెక్టర్, అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. నగరంలోని అహుడ కార్యాలయంలో గురువారం అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా)పై సంబంధిత అధికారులతో అహుడ చైర్మన్ టిసి.వరుణ్, సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డితో కలిసి జాయింట్ కలెక్టర్ & అహుడా వైస్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు.

**లేఅవుట్లలో తక్కువ పురోగతి ఉన్న వాటిపై చర్యలు**

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, అహుడా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎంఐజి లేఅవుట్ లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి ఫ్లాట్



కొనుగోలుదారునికి మెరుగైన సేవలను అందించాలన్నారు. అక్రమంలో లేఅవుట్లను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనధికార లేఅవుట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం (ఎల్ ఆర్ ఎస్-2020) కింద అనధికార లేఅవుట్లు / ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించామని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. అథరైజ్డ్ లేఅవుట్లలో మూడేళ్ల తరువాత తక్కువ పురోగతి



ఉన్న వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ లో అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంఐజి పేమెంట్లు, రిజిస్ట్రేషన్ లపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అహుడ పిఓ ఇషాక్,ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జెపీఓ హరీష్ చౌదరి, డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

## ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ సమావేశం

## ఉత్తమ కానిస్టేబుళ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం ఎస్పీ వెల్లడి




**అనంతపురం క్రైమ్, ఫిబ్రవరి 19,(రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా పోలీస్ డిటిసిలో శిక్షణ పొందుతున్న 101 మంది ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ పి జగదీష్ గురువారం సమావేశమయ్యారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శిక్షణలో భాగం చేయాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ల్యాబ్ ద్వారా శిక్షణార్థులు సైబర్ అవగాహన, డిజిటల్ రికార్డులు, నూతన పోలీసింగ్ విధానాలపై ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందగలరని ఎస్పీ పేర్కొన్నారు. శిక్షణార్థుల వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎస్పీ వసతి గృహాలు, భోజనశాల, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, శిక్షణార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా వారిలో ఆత్మీయతను పెంపొందించారు. భోజనం రుచి చూసి ఆహారం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత, పోషకాహారం ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. శిక్షణార్థుల ఆరోగ్యం, శ్రేయస్సు పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారుఅనంతరం... శిక్షణార్థులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఇండోర్, ఔట్‌డోర్ శిక్షణా కార్యక్రమాల పురోగతిని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. తరగతుల నిర్వహణ, ఫిజికల్ ట్రైనింగ్, డ్రిల్, చట్టాలపై అవగాహన వంటి అంశాలపై శిక్షణార్థులతో చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా డిటిసి డీఎస్పీ దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి అవకాశం కల్పించారు. శిక్షణతో పాటు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాద, చట్టపరమైన అవగాహన వంటి అంశాలు ప్రతి కానిస్టేబుల్‌కు అత్యంత ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయడం పోలీస్ విభాగపు ప్రధాన బాధ్యత అని, చట్ట పరిధిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, సిఐ యువరాజు, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు నాకిచ్చిన వరం

## నాకు ఎంతగానో బాధ్యతను పెంచింది





**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 19 రిపబ్లిక్ న్యూస్** తన ఆశయం తన ఆలోచన తన నమ్మకం ఒకరు చెప్తేవినేది కాదు తనలోంచి మనసు దృక్పథం కలిగిన వ్యక్తి ఎవరైనా సరే అందులో నేనున్నా సరే కానీ ఎదుటి మనుషులను గాయపరచకుండా తనకు చేతనైనంత సేవ చేసే తత్వం కలిగి ఉండాలి లేదా కుటుంబాలకు ఎంతో కొంత ఆసరాగా నిలవాలి ప్రతిదీ ప్రజలు మనకు ఇచ్చిన పదవి బాధ్యతలను తప్పకుండా వారి కోసమే పనిచేయాలే తప్ప మనం గెలిచామువారితో సంబంధం లేదు అనేవిమర్శ తెచ్చుకోకుండా సోదర భావంతో పని చేసినప్పుడే ప్రజలు గుర్తిస్తారు ఏది ఏమైనా సరే నా ప్రజలే నాకు దేవుళ్ళు నా ప్రజలే నాకు దైవములు కొనియాడుతూ వారి ప్రజాసేవకే నా జీవితం అంకితం సత్యనారాయణ చిట్టిబాబు అన్నారు

# ప్రజలు ఇచ్చిన తీర్పును స్వీకరిస్తా

## వాళ్ల ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తా

## బి ఆర్ఎస్ 8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి రాచకొండ నాగరత్నం గౌడ్ భవాని

**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్**

ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మెచ్చిన నాయకుడు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడు అన్నా అంటే పిలవగానే పలికే మంచి మనసున్న నాయకుడు ఎనిమిదో వాడు బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన నాగరత్నం గౌడ్ భవాని గారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన వార్డు ప్రజలు ప్రజలు నమ్మకున్న వ్యక్తికి బాగు ఓగులు చూసే వ్యక్తికి కట్టం కట్టారు ఇదే కాకుండా ఎప్పటికైనా నాగరత్నం గౌడ్కు ప్రతిపక్షం నుంచి పోటీ ఉండదు ఆయన చేసే పని విధానం కల్పించడం అన్ని విధాలుగా సమస్యను పరిష్కరించడంలో ముందుండి నిలబడి సమస్యను పరిష్కరించేంతవరకు వదిలిపెట్టని నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు కాబట్టి మూడోసారి కూడా విజయం సాధించాడు కాబట్టి వాడు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ



మా వాడుకు అన్ని విధాలుగా అండదండలందిస్తూ ముందుకు సాగుతున్న మా నాగరత్నం గౌడ్ గారికి ప్రత్యేకంగా రుణపడి ఉంటామని వార్డు ప్రజలు అన్నారు

# సేవా గుణమే తన యొక్క లక్ష్యం

## నాలుగో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్

**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్**

ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సేవే లక్ష్యంగా ఉన్న వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ నాలుగో వార్డ్ అభ్యర్థి తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు వాడు లో ఉన్న సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎవరు ఎప్పుడు పిలిచినా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని



ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయడమే కాకుండా నేనే దగ్గరుండి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను చేయరా వేస్తానని వార్డులో మంచినీటి సమస్య డ్రైనేజీ సిసి రోడ్లు అందరం కలిసి మెలిసి ఉండి మీ యొక్క అందరి కృషి మాపై ఉండాలని వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరచుకొని ముందు వరుసలో నిలబెట్టుకుందామని తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్ అన్నారు

## గిరిజనులకు, లంబాడాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### మెదక్ ఏం ఎల్ ఏ డా: మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 రిపబ్లిక్ న్యూస్**

గిరిజనులకు,లంబాడాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మెదక్ ఏం ఎల్ ఏ డా: మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.మెదక్ పట్టణంలో సేవాలాల్ జయతి కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. ఆదివాసీలకు,గిరిజనులకు, లంబాడాలకు ఇందిరమ్మ రాజ్యం లోని ప్రభుత్వం అండగా ఉంటుందని , మెదక్ నియోజకవర్గంలోని తండాల్లోని వివిధ రోడ్ల మరమ్మత్తుల కోసం రూ 8 కోట్లు ఖర్చు చేసి అబివృద్ధి పనులు చేశామన్నారు. మరింత గిరిజనుల, లంబడాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. లంబాడా వేషధారణలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ ,కల్కి మహరాజ్,భిక్షూ మహరాజ్,కౌన్సిలర్ సంధ్య, చంద్రం,గోపాల్ నాయక్,కిషన్,దేవుల, హీరాలాల్, అశోక్,శ్రీను నాయక్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ జిల్లా ఫిబ్రవరి 19: (రిపబ్లిక్ న్యూస్ )**మన భారతదేశ మహారాజు, హిందూ సామ్రాజ్య స్థాపకులు, మొగలు గుండెల్లో భయం పుట్టించిన యోధులు మన హిందూ జాతి ఆత్మ గౌరవం శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజు అని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు కొనియాడారు. చత్రపతి శివాజీ జన్మదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మరాఠా ప్రజలలో స్వేచ్ఛా స్ఫూర్తిని రగిలించి, శక్తివంతమైన నౌకాదళాన్ని (భారత నౌకాదళ పితామహుడిగా పిలుస్తారు) అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ ,కల్కి మహరాజ్,భిక్షూ మహరాజ్,కౌన్సిలర్ సంధ్య, చంద్రం,గోపాల్ నాయక్,కిషన్,దేవుల, హీరాలాల్, అశోక్,శ్రీను నాయక్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారాలలో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

### కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ : ఫిబ్రవరి 19 రిపబ్లిక్ న్యూస్**

మెదక్ జిల్లా కేంద్రంలో దుర్గా మీరా కాలనీ బంజారాలకు కేటాయించిన స్థలం నందు సేవలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా సందర్భంగా సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు చేశారు బంజారాల అభివృద్ధి కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని గుర్తు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని మీరా కాలనీలో బంజారాల కోసం కేటాయించిన స్థలాన్ని పరిరక్షించడంలో పటిష్ట చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ,దేశమంతా సంచరిస్తూ,హితబోధ చేశారన్నారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, బంజారా సంఘం పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఘనపూర్ శివాజీ యూత్ సభ్యులు




**మెదక్ జిల్లా ఫిబ్రవరి 19: (రిపబ్లిక్ న్యూస్ )**

మన భారతదేశ మహారాజు, హిందూ సామ్రాజ్య స్థాపకులు, మొగలు గుండెల్లో భయం పుట్టించిన యోధులు మన హిందూ జాతి ఆత్మ గౌరవం శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజు ఘనపూర్ శివాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూచత్రపతి శివాజీ జన్మదినాన్ని పురస్కరించుకొని నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఘనపూర్ శివాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మరాఠా ప్రజలలో స్వేచ్ఛా స్ఫూర్తిని రగిలించి, శక్తివంతమైన నౌకాదళాన్ని (భారత నౌకాదళ పితామహుడిగా పిలుస్తారు) అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# డ్రగ్స్ , రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్ పై అవగాహన

### డ్రగ్స్ పై ఫిర్యాదు చేయుటకు 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయండి - పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 19, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా పరిధిలోని పాణ్యం మండలం నెరవాడ గ్రామ సమీపంలోని ఇంజనీరింగ్ కళాశాల నందు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం డ్రగ్స్ వాడకం వలన కలిగే అనర్థాలు,సైబర్ క్రైమ్, ర్యాగింగ్ మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**డ్రగ్స్ వాడడం వలన కలిగే అనర్థాలు**

ఈ అవగాహన కార్యక్రమం నందు ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ ప్రధానంగా నేరుగా మెదడుపైన, కేంద్ర నాడీ వ్యవస్థపైన ప్రభావం చూపుతాయి. ఇది డ్రగ్స్ వల్ల తలెత్తే తక్షణ దుష్ప్రభావం. వీటిని వాడుతుండే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దారుణమైన దుష్ప్రభావాలు చూపుతాయి. చివరకు అకాల మరణాలకు కారణమవుతాయి. ఎవరికైనా డ్రగ్స్ గురించిన సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని మీ వివరాలు గొప్పంగా ఉంచుతామన్నారు. రోగనిరోధక వ్యవస్థ బాగా దెబ్బతింటుంది. జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బతిని, శరీరం శుష్కించిపోతుంది. లివర్పై విపరీతమైన ఒత్తిడి ఏర్పడి, చివరకు అది పూర్తిగా పనిచేయని స్థితి ఏర్పడుతుంది. ఊపిరితిత్తుల పనితీరు మందగిస్తుంది. గుండె వేగంలో అవాంఛనీయమైన మార్పులు తలెత్తుతాయి. రక్తనాళాలు కుంచించుకుపోయి, రక్తప్రసరణకు ఆటంకాలు



ఏర్పడతాయి అని తెలియజేశారు.

**రోడ్డు ప్రమాదాలు:**రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదం వల్లనే జరుగుతున్నాయని, కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా మోటార్ సైకిల్ పై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని తెలియజేయడం జరిగింది.

**సైబర్ క్రైమ్** సైబర్ క్రైమ్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణకు స్వీయ అప్రమత్తతే ముఖ్యమని తెలియజేశారు. ఎవరైనా సైబర్ క్రైమ్ నేరగాళ్ల మాయలో పడి మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్ లావాదేవీలు చేసే క్రమంలో టెక్నాలజీని వాడుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని అత్యాశకు వెళ్లి సైబర్ క్రైమ్ నేరగాళ్ల మాయలో పడవద్దని తెలియజేశారు.

# ప్రాణ నష్టం జరిగేవరకు చర్యలు తీసుకోరా?

## ఛీపో! నే మీకు చిక్కా... :ఎలుగు బంటి.







**ఓబులవారిపల్లి పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**

ఊరిలోఉన్న పోలీసులు, అడవుల్లోఉన్న ఫారిస్తులు ఎలుగు బంటి కట్టడికి పటిష్ట చర్యలేవి ప్రాణ నష్టం జరిగేవరకు నిద్రలేవరా! గతం పునరావృతం కావాలా!లేవండి నష్టం జరక్క ముందే రక్షణ నీతక్షణ నిర్ణయం ఆయుధాలు పడతారో హంఫట్ మంతం వేస్తారో గ్రామాలలోకి వెళ్ళండి బిక్కు బిక్కు మంటూ భయం గుప్పిట్లో ఎప్పుడేమి జరుగుతుందో ఎటునుంచి ఏ ఎలుగుబంటి వస్తుందో దాడి చేస్తుందో అన్న భయం గుప్పిట్లో గోవిందంపల్లి, శంకరాపల్లి, బోటిమీదపల్లి కాకర్లవారిపల్లిఎల్లాయపల్లి గాదెల నూకనపల్లి ఇప్పటికి ఈ గ్రామాల ప్రజలు భయందోళనలో బ్రతుకుజీవుడా అని కాలంతో సాగుతూ... ఎప్పుడు ఆయేలుగుబంటిని బందిస్తారా ఆనందంగా ఆరుబయట రేయి పగలనక పంటపోలాలలో వ్యవసాయం చేసుకుంటామా అని ఆశతో అధికారుల చర్యలకోసం ఎదురు చూస్తున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,గత సంవత్సర మహాశివరాత్రి చేదు జ్ఞాపకాలు మరువకముందే ఈ సంవత్సరం మహాశివరాత్రి కి మూడురోజుల ముందే అడవి మృగం ఎలుగుబంటి తన పంజా విప్పి వై కోట, బలిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరినీ చంపకుండా తీవ్ర గాయలపాలు చేసాయి గత జ్ఞాపకాలు గుర్తున్నానా,!మన అధికారులు పాఠాలు నేర్చుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు గ్రామ గ్రామాలలో ఉత్తుత్తి ప్రకటనలతో భద్రతా చర్యలంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు,మొన్న వ్యక్తుల మరణం, నిన్న ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలు, మరువక ముందే గురువారం బోటిమీదపల్లి పంచాయితీ కాకర్లవారిపల్లి గ్రామం పరిసరాల్లో ఓబులవారిపల్లి నుండి కృష్ణపట్నం వెళ్లే రైల్వే ట్రాక్ మీద వెళుతున్న వ్యక్తిని కాపు గాసి కాటు వేసినట్లు దాని దాడిలో గాయపడి ప్రాణాలు అరచేతిలో పట్టుకొని బ్రతుకు జీవుడా అని ఊరుచేరినట్లు స్థానికులు తెలిపారు, అధికారులు ఉత్తుత్తి ప్రకటనలు ఊపిరిని నిలుపవు, లెగండి గట్టి చర్యలకు, పటిష్ట భద్రతకు ఉపక్రమించండి, ప్రజలకు మీమీద నమ్మకం అడవి మృగాలామీద కాదు అడవులలో ఉండాల్సిన ఎలుగుబంట్లు గ్రామాలు చేరి మనుషులతో చెలగాటం ఆడుతున్న ఎలుగుబంట్లను బోనులు పెట్టి బందిస్తారో బాంబుల శబ్దల వంటి పెద్దపెద్ద శబ్దాలు సృష్టించి వాటిని గ్రామ ప్రాంతాలనుండి అడవి ప్రాంతాలకు తరిమి వేయాలని ప్రజలు మీమీద ఆశతో ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఏనుగులు పులులు సింహాలు ఎలుగుబంట్లు అడవుల నుండి గ్రామాల వైపు రాకుండా తీసినటువంటి పెద్ద కాలువను ఎర్రచందనపు స్మగ్లర్లు వారి పబ్బం గడుపుకొనుటకు అటవీ శాఖ తో లాలూచి పడి ఆ కాలువను పూడ్చివేసి ఎర్రచందనపు రవాణాకు అణువుగా చేసుకోవడంతో అడవులలో ఉండాల్సిన క్రూర మృగాలు గ్రామాల వైపు వస్తున్నాయని అటవీ శాఖ తీరు మార్చుకొని పరిసర గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడాలని గ్రామస్తులు కోరుతున్నారు

# అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు

**ఏటా 2వేల కోట్లు ఆదా అయ్యేలా చర్యలు**

**మైనింగ్ శాఖలో 33 శాతం ఆదాయం మెరుగు**

**ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరుగుదల**

**ఒక్క ఓటుతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమాలను చేపట్టాం**

**వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్'**

**జగన్ రాష్ట్రానికి అతి ప్రమాదకరమని ప్రచారం జరగాలి**

**అసెంబ్లీలో బడ్జెట్ సమాధానంలో మంత్రి పయ్యావుల కేశవ్**

అమరావత్లి, **పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**

: అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సుమారు రూ.2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే.. చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిందని వైసీపీపై పయ్యావుల విమర్శలు గుప్పించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో భాగంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూనే.. వైసీపీ గత పాలనపై మంత్రి మండిపడ్డారు. 'వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్' అంటూ పయ్యావుల వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే స్టాట్యూటరీ వార్నింగ్ నిరంతరం ఇస్తూనే ఉండాలని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ దేశస్థుల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెంపొందించుకోవాలని సూచించారు.కూటమి జరిపిన భూ




కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన నష్టాలను మంత్రి సభలో ఏకరువు పెట్టారు. సీఎం చంద్రబాబు హయాంలో భూములు కేటాయిస్తే... కియా, హెచ్‌సీఎల్, అశోక్ లేలాండ్, హీరో కంపెనీ, టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థలు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో ఇచ్చిన భూముల్లో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తుచేశారు. లేపాక్షి నాలెడ్జ హబ్, వ్యాన్ పిక్, బ్రాహ్మణి స్టీల్స్‌కు భూములిచ్చినా.. ఒక్క ఎంఎస్ఎంఈ కూడా రాలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్ అంశంపై సభలో పయ్యావుల ఆసక్తికర కామెంట్లు చేశారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చొరవతో పరిశ్రమల్లోనే కాదు.. పొలాల్లో కూడా పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పొలాలను కొంటున్నారని, దానిమ్మ పండిస్తున్నారని వెల్లడించారు. చంద్రబాబు చొరవతో రాయలసీమ ఉత్పత్తులకు అరకు తరహాలో అంతర్జాతీయ బ్రాండింగ్ రాబోతోందం టూ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, రాయలసీమ ప్రాజెక్టులకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని మంత్రి పయ్యావుల వివరించారు. 102 రాయలసీమ ప్రాజెక్టులను ఒక్క సంతకంతో రద్దు చేశారని జగన్‌పై ÷ర్ అయ్యారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడం లేదని నాడు కేంద్రానికి అప్పటి ఇరిగేషన్ స్పెషల్ సీఎస్‌గా ఉన్న ఆదిత్యనాథ్ దాస్ స్పష్టం చేశారంటూ డాక్యుమెంట్లను మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టారు. తన బడ్జెట్ రిప్లైలో 'ఒక్క ఓటు.. వంద లాభాలు' అంటూ కూటమి ప్రభుత్వం చేసిన పనులను మంత్రి పయ్యావుల ప్రస్తావించారు. అమరావతికి రూ.12 వేల కోట్లు, పోలవరానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరద్ధరణకు రూ.11 వేల కోట్లు,విశాఖకు గూగుల్ డేటా సెంటర్, విశాఖకు రైల్వే జోన్,పూర్వోదయ స్కీం,రాయలసీమ హర్టికల్చర్ హబ్,అమరావతికి క్వాంటమ్ వ్యాలీ,విద్యుత్ ఛార్జీల తగ్గింపు, వేలాది కోట్ల నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే లైన్లుఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ఎ÷-లాంట్,ఒక్క ఓటు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు, కేవలం మూడు రోజుల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు 610 ఎంఓయూలు, ఆడబిడ్డలకు భద్రత, రాయలసీమకు హంద్రీ - నీవా కాల్వల ద్వారా కృష్ణా జలాలు, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత,రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు.. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, టీచర్ రిక్రూట్‌మెంట్, పోలీస్ కానిస్టేబుళ్ల నియామకంలక్షల కోట్ల సంక్షేమం,20 లక్షల ఉద్యోగాల కల్పనకు రోడ్ మ్యాప్, లక్షల కోట్ల అభివృద్ధి,పోర్టులు, ఎయిర్ పోర్టులు,ఇంటింటికి తాగు నీటి కనెక్షన్లు,గుంతల్లేని రోడ్లు వంటివన్నీ చేయగలిగామని వివరించారు.

# దూసుకు వస్తున్న ఏఐ..

# అప్రమత్తతే ముఖ్యం






**అమరావత్తి, పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**
ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది.

భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్ధవంతంగా వినియోగించుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

## డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

**కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు**
**ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో టెక్ దిగ్గజాల వెల్లడి**
**విశాఖ మీదుగా ఐఐటి ఖరగ్‌పూర్‌కు వెళ్లేవాడిని**
**అదే విశాకలో ఇప్పుడు గూగుల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం**
**ఎఐ సదస్సులో గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్**



న్యూఢిల్లీ, **పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**
డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవమైనదని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోంది. 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థ కలిగిఉంది. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని తీర్చిదిద్దుతున్నారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోంది. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. గత దశాబ్దకాలంగా ఏఐ వేగంగా ముందుకెళ్తోంది. అతి త్వరలోనే మనుషులు చేసే అత్యంత క్లిష్టమైన పనులను ఏఐ మోడళ్లు సులువుగా పూర్తి చేసే రోజులు రానున్నాయి. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పేర్కొన్నారు.

## రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి...

### ఏఐ రంగంలో రిలయన్స్ గ్రూప్ సంచలనం

న్యూఢిల్లీ, **పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో రిలయన్స్ ఇండస్ట్రీస్, జియో కలిసి భారీ అడుగు వేయనున్నాయి. రాబోయే ఏడేళ్లలో ఈ రంగంలో రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ గురువారం ప్రకటించారు. 'ఏఐ ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్'లో ప్రసంగించిన ఆయన, ఈ పెట్టుబడి కేవలం లాభాల కోసం కాదని, దేశ నిర్మాణం కోసం దశాబ్దాల పాటు ఆర్థిక విలువను సృష్టించే మూలధనమని స్పష్టం చేశారు.



ప్రస్తుతం ఏఐ రంగంలో అతిపెద్ద సమస్య కంప్యూటింగ్ వనరుల కొరత, అధిక ఖర్చు అని అంబానీ అన్నారు. ఈ సవాలును అధిగమించేందుకు 'జియో ఇంటెలిజెన్స్' ద్వారా మూడు కీలక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జామ్‌నగర్‌లో గిగావాట్-స్థాయి ఏఐ-రెడీ డేటా సెంటర్ల నిర్మాణం ప్రారంభించామని, 2026 ద్వితీయార్థంలో 120 మెగావాట్ల సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు.
రెండోది, తమకున్న గ్రీన్ ఎనర్జీ సామర్థ్యమని, ఆంధ్రప్రదేశ్, కచ్‌లలోని సౌర విద్యుత్ ప్లాంట్ల నుంచి 10 గిగావాట్ల గ్రీన్ పవర్ సిద్ధంగా ఉందని వివరించారు. మూడోది, దేశవ్యాప్తంగా ఎడ్జ్ కంప్యూటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం. దీని ద్వారా సామాన్యులకు సైతం తక్కువ ఖర్చుతో, వేగవంతమైన ఏఐ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అన్ని భారతీయ భాషల్లో ప్రపంచస్థాయి ఏఐ సామర్థ్యాన్ని సాధించడం తమ లక్ష్యమని, ఇది సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఏఐ ఉద్యోగాలను తీసివేయదని, కొత్తగా నైపుణ్యం గల ఉద్యోగాలను సృష్టిస్తుందని అంబానీ భరోసా ఇచ్చారు. దేశంలోని స్టార్టప్‌లు, ఐఐటీలు, పరిశోధన సంస్థలతో పాటు ప్రపంచంలోని అగ్రశ్రేణి టెక్ కంపెనీలతో కలిసి పనిచేస్తామని, ఏఐ శతాబ్దానికి భారత్‌ను సహ-నిర్మాతగా నిలుపుతామని ఆయన వెల్లడించారు.

## వ్యక్తిగత ప్రతిష్ఠ దెబ్బతినేలా కథనాలు

### సాక్షి మీడియాకు రఘురామరాజు లీగల్ నోటీసులు



**అమరావత్తి, పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**
సాక్షి మీడియాకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లీగల్ నోటీసులు జారీ చేశారు. తనకు వ్యతిరేకంగా కథనాలు రాయడంతోపాటు తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కథనాలు ఉంటున్నాయంటూ నోటీసులు పంపారు. గురువారం ఇందిరా టెలివిజన్ ఎండీ వైఎస్ భారతి రెడ్డి, ఎడిటర్, బ్యూరో చీఫ్, బోర్డు డైరెక్టర్లతో సహా సాక్షి మీడియా ప్రతినిధులకు లీగల్ నోటీసులు పంపించారు. నోటీసులను న్యాయవాది ఉమేశ్ చంద్ర జారీ చేశారు. తనకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని నోటీసుల్లో రఘురామ డిమాండ్ చేశారు. లేని పక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా పరిహారంగా రూ.కోటి చెల్లించాలని, ఆ మొత్తాన్ని అమరావతి రైతులకు ఇవ్వాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

## రూ.13,000 కోట్ల గేమింగ్ స్కామ్ : హైదరాబాద్‌లో కీలక సూత్రధారి అరెస్ట్

**హైదరాబాద్‌లో పంకజ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్న జీఎస్టీ అధికారులు**
**నకిలీ కేవైసీలతో గేమింగ్ వెబ్‌సైట్లకు సహకరించినట్టు ఆరోపణలు**
**పేమెంట్ గేట్‌వేలు, బ్యాంకులను మోసం చేసినట్టు గుర్తింపు**



**పిబ్రవరి 19రిపబ్లిక్ న్యూస్.**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రూ.13,000 కోట్ల విలువైన ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్‌లో హైదరాబాద్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు కీలక పురోగతి సాధించారు. ఈ భారీ మోసంలో ప్రధాన సూత్రధారులలో ఒకరైన పంకజ్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. అడ్సమ్ అడ్వైజరీ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్‌గా ఉన్న పంకజ్ కుమార్, ఈ స్కామ్‌లో కీలకంగా వ్యవహరించినట్టు అధికారులు గుర్తించారు.చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్లకు అండగా నిలుస్తూ, వాటి కార్యకలాపాలకు సహకరించడమే లక్ష్యంగా ఈ సిండికేట్ పనిచేసింది. ఇందులో భాగంగా, పంకజ్ కుమార్ నకిలీ కేవైసీ పత్రాలను సృష్టించడంలో కీలక పాత్ర పోషించారు. డొల్ల కంపెనీలు (షెల్ ఎంటిటీలు), నకిలీ వ్యాపారుల పేరిట మోసపూరిత కేవైసీలను తయారు చేసి, వాటి ద్వారా ఆర్‌బీఐ నియంత్రణలో ఉండే పేమెంట్ గేట్‌వేలు, బ్యాంకుల నుంచి పేమెంట్ అగ్రిగేటర్ సేవలను పొందినట్టు దర్యాప్తులో తేలింది.ఈ నకిలీ కేవైసీల ద్వారా గేమింగ్ వెబ్‌సైట్లు తమ అక్రమ లావాదేవీలను చట్టబద్ధమైనవిగా చిత్రీకరించే ప్రయత్నం చేశాయి. ఫిన్‌టెక్ కంపెనీల సహాయంతో ఈ వ్యవస్థీకృత ముఠా భారీ ఎత్తున మోసాలకు పాల్పడినట్టు జీఎస్టీ అధికారులు తెలిపారు. ఈ కేసులో పంకజ్ కుమార్ అరెస్ట్ అత్యంత కీలకమని, దర్యాప్తును మరింత లోతుగా కొనసాగిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# ప్రజా రిపబ్లిక్ కథనానికి స్పందన

**గోస్పాడు ఏంఈఓతో మాట్లాడి పసురుపాడు ఎంపీపీ పాఠశాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా**

**- నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి**






నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి

**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 19, (రిపబ్లిక్ న్యూస్):** ఇటీవల ప్రజా రిపబ్లిక్ దినపత్రిక లో ప్రచురించిన సమస్యల వలయంలో పసురుపాడు పాఠశాల అనే ప్రత్యేక కథనం నా దృష్టికి రావడం జరిగిందని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి గురువారం తెలిపారు. జిల్లా పరిధిలోని గోస్పాడు మండల పసురుపాడు గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని ఇంతవరకు నా దృష్టికి రాలేదని డిఈఓ పేర్కొన్నారు. పాఠశాల ఆవరణంలో ఉన్న శిధిలావస్థకు చేరిన పాత భవనము, వెనుక భాగంలో ఉన్న దిగుడు బావి, ప్రహరీ గోడ లేక విష సర్పాలు, క్రిమి కీటకాలు వచ్చే అవకాశం ఉందని విద్యార్థుల ప్రాణాలకు, భవిష్యత్తుకు ఆటంకం ఉందన్నారు. పాత భవనాన్ని కూల్చివేసి , దిగుడుబావిని పూడ్చివేసి , ప్రహరీ గోడను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు లేకుండా త్వరలో తగిన చర్యలు తీసుకుంటామని ఈ విషయంపై గోస్పాడు మండల విద్యాశాఖ అధికారితో ఫోన్లో మాట్లాడి చర్చించడం జరిగిందని త్వరలోనే భవనాన్ని కూల్చివేసి విద్యార్థులు ఆడుకోవడానికి ఉపయోగపడేలా మైదానాన్ని ఏర్పాటు చేస్తామని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి తెలిపారు.

ప్రజా రిపబ్లిక్ ఎఫెక్ట్

# నెల రోజుల ఎముకలు,కీళ్ళ ఉచిత ఓ.పి. వైద్య సేవలు ప్రారంభం

**-పారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

**-రంజాన్ మాసం పురస్కరించుకుని ప్రముఖ ఎముకలు,కీళ్ల నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ వైద్య సేవలు అందిస్తారు**

**- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి: డాక్టర్ మహమ్మద్ రఫీ.**




**నంద్యాల ఫిబ్రవరి 19 (రిపబ్లిక్ న్యూస్) :** ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని గురువారం నుండి వచ్చే నెల రంజాన్ పండుగ వరకు నెలరోజులపాటు స్థానిక పద్మావతి నగర్ లో ఉన్న జి.ఎస్.ఆర్. ఆసుపత్రిలో ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న ఉచిత ఓపి వైద్య సేవల కార్యక్రమం ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస రావు, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ప్రముఖ మానసిక వ్యాధి నిపుణురాలు డాక్టర్ ఆరీఫా బాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ శ్రీనివాస రావు,డాక్టర్ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మహమ్మద్ రఫీ ఉచిత ఓపి వైద్య సేవలు నెలరోజులపాటు అందించడం ప్రశంసనీయమన్నారు. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నంద్యాల ఐఎంఏ వైద్యులు ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజలకు విద్యార్థులకు,వైద్య అవగాహన సదస్సులు తరచూ నిర్వహిస్తూ సేవలందిస్తున్నారని తెలిపారు.

# నంద్యాల లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు..

**గోసేవక్ సేన యూత్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురు బాబు....**




**నంద్యాల ఫిబ్రవరి 19( రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలోని కల్పనా సెంటర్ సర్కిల్ లో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నంద్యాల గోసేవక్ సేన యూత్ సభ్యులు మరియు హిందూ సంఘాల సభ్యుల వారు నిర్వహించిన కార్యక్రమంలో నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు పాల్గొన్నారు అనంతరం చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని చత్రపతి శివాజీ మహారాజ్ ఒక దర్శనికుడు, యోధుడు-రాజు మరియు మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, హిందువి స్వరాజ్యం స్థాపించినందుకు ప్రసిద్ధి చెందాడు. తన ధైర్యం అద్భుతమైన గేరెల్లా వ్యూహాలు మరియు లౌకిక పరిపాలనకు ప్రసిద్ధి చెందిన ఆయన తన ప్రజలను రక్షించడానికి శక్తివంతమైన మొగల్ ఆదిల్ షాహి మరియు నిజాంశాయి రాజా వంశాలను ధిక్కరించారని తెలిపారు అనంతరం ఈ కార్యక్రమంలో నంద్యాల గోసేవక్ సేన యూత్ సభ్యులు మరియు చత్రపతి శివాజీ సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# క్రైస్తవ ఆస్తులు ప్రభుత్వ పరిధిలోకి రావు.

**అక్రమాలు ప్రభుత్వ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం**

**క్రిస్టియన్ భవన్ కు రూపాయి కూడా జగన్ ఖర్చు చేయలేదు**

**క్రిస్టియన్ భవన్ ను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం**

**అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి,ఫిబ్రవరి19( రిపబ్లిక్ న్యూస్) :** రాష్ట్రంలో క్రైస్తవ ఆస్తులు ప్రభుత్వ పరిధిలోకి రావని, అయితే ఆక్రమణలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ప్రభుత్వ దృష్టికి తెస్తే, అమలులో ఉన్న చట్టాలమేరకు జిల్లా కలెక్టరు, ఇతర సంబంధిత అధికారులతో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఫరూక్ సమాధానం ఇచ్చారు. క్రైస్తవ సంస్థల నుండి వ్యతిరేకత వచ్చిన తర్వాత క్రైస్తవ ఆస్తులపై ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఫిర్యాదులు వస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. జెరూసలేం యాత్రకు సంబంధించిన ప్రశ్నకు మంత్రి ఫరూక్ సమాధానం ఇస్తూ ఇజ్రాయిల్ లో నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల ఇక్కడి నుండి అక్కడికి యాత్రికులను పంపే పరిస్థితి ప్రస్తుతం లేదన్నారు. క్రిస్టియన్ భవన్ నిర్మాణం కోసం గత టిడిపి ప్రభుత్వ హయాంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి, రూ.20 కోట్లు నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ క్రిస్టియన్ భవన నిర్మాణం కోసం ఒక్క రూపాయి కూడా ఐదేళ్లలో ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. తానేమో క్రిస్టియన్ అని జగన్ చెప్పుకుంటాడని.. నాకైతే తెలియదు గానీ జగన్ క్రిస్టియన్ కాదేమో ననుకుంటున్నానని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరులో క్రిస్టియన్ భవన్, కడపలో హజ్ హౌస్ ల నిర్మాణం చేపడితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ వాటిని పూర్తి చేసే బాధ్యత విస్మరించాడని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు. 2014-2019 లో చర్చిలకు రూ. 90 కోట్లు ఇవ్వడం జరిగిందని,అయితే 2019 -2024 లో కేవలం రూ. 4.12 కోట్లు జగన్ ఇచ్చారన్నారు. దీన్ని బట్టి క్రైస్తవుల పట్ల ఎవరికి అభిమానం ఉందో స్పష్టం అవుతుందని మంత్రి అన్నారు. మన ప్రభుత్వం- మన బాధ్యతగా భావించి క్రిస్టియన్ భవన్ నిర్మాణం పూర్తికి కట్టుబడి ఉందని, పూర్తి చేస్తామని మంత్రి ఫరూక్ అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో పేర్కొన్నారు.

## పాత్రికేయుడు మాదాల శ్రీనివాసులు అకాల మరణం

# జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటు

## :జర్నలిస్ట్ నాగేంద్ర





**నంద్యాల ఫిబ్రవరి 19 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లా,ప్రజాశక్తి సంస్థలో సుధీర్ఘ కాలంగా పాత్రికేయుడుగా విధులు నిర్వ హిస్తున్న మాదాల శ్రీనివాసులు అకా ల మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరని లో టు అని జర్నలిస్ట్ నాగేంద్రఆవేదన చెందారు. గురువారం నంద్యాల పట్టణంలో నిశాంత్ భవనంలో జర్నలిస్ట్ ఆధ్వర్యంలో మాదాల శ్రీ నివాసులుకుసంతాప కార్యక్రమంఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ముందుగా మాదాల శ్రీనివాసులు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాగేంద్ర మాట్లాడుతూ మాదాల శ్రీనివాసులు ప్ర జాశక్తి సంస్థలో 1992 నుండి పాత్రికే యుడు విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పా రు.తోటి జర్నలిస్ట్ లతో కలిసిమెలిసి జీవించేవారని అన్నారు.అలాంటి వ్యక్తి గత నెల 29వ తేదీన గుండెపోటుకు గురికావ డంతో కొంతకాలంగా నంద్యాల,హైద రా బాద్ ఆసుపత్రులలో చికిత్స తీసుకున్న కూడా కోలుకోలేక ఈ నెల 15వ తేదీన కలం కార్మికుడుగా అమరుడు అయ్యా డని పేర్కొన్నారు.ఆయన మరణవార్త స మాచారం తెలుసుకున్న కర్నూలు,నం ద్యాల జర్నలిస్ట్ సమాజం ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైనట్లు తమ సంతాపం,వారి కు టుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తె లియచేశారు.అదేవిదంగా 60ఏళ్ళు పూర్తి చేసుకున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభు త్వం ప్రత్యేక పింఛన్ పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. .ఈ సంతాప కార్యక్రమంలో రఫీ,హనుమంతరావు, వీవిడి శివరాం, నరసింహమూర్తి, మోహన్, దస్తగిరి, కటారి నాయక్, జి. పెద్దన్న తదితర విలేఖరులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు

# అందరి సహకారంతో ఉత్సవాలు విజయవంతం

**అందరికీ అభినందనలు తెలిపిన ఆలయ ఈఓ**

**- వచ్చే ఉగాది ఉత్సవాలను విజయవంతం చేద్దాం**



**మహానంది, ఫిబ్రవరి 19, (రిపబ్లిక్ న్యూస్)** అందరి సహకారంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిగాయని మహానంది ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మహానంది దేవస్థానం లోని పొచా బ్రహ్మానందరెడ్డి డార్మెటరీ భవనంలో గురువారం ఆలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉత్సవాల విజయవంతం నేపథ్యంలో ఆలయ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి ఉద్యోగి తన వంతు కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేశారన్నారు. ఎవరికి అప్పగించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. అలాగే అన్ని శాఖల అధికారుల సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాలు ఘనంగా జరిగాయని చెప్పారు. ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన ఆలయ ఉద్యోగులను సన్మానించి వారి సేవలను కొనియాడారు. రాబోయే ఉగాది ఉత్సవాలను ఇదే ఉత్సాహంతో విజయవంతం చేద్దామని విద్యార్థి చేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎరమల మధు, సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, పి. సుబ్బారెడ్డి, ఏఈ శ్రీనివాసులు, ఆలయ అర్చకులు మణికంఠ శర్మ, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, కళాకారుల విభాగం ఉద్యోగి ఎర్రన్న, శానిటేషన్ సూపర్వైజర్ లక్ష్మయ్య, మనోజ్ కుమార్, ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ను సందర్శించిన విద్యార్థులు




**అవుకు ఫిబ్రవరి 19 రిపబ్లిక్ (న్యూస్)** అవుకు పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు వృత్తి విద్య కోర్సులో భాగంగా స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ను సందర్శించారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ హేమీమా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ మరియు హార్డ్వేర్కు సంబంధించిన ప్రాథమిక అంశాలతో పాటు విద్యుత్ సరఫరా విధానం గురించి విద్యుత్ ఏఈ ఫకీరయ్య గారు వివరంగా తెలియజేశారు. విద్యుత్ ఉత్పత్తి నుండి వినియోగదారుల వరకు సరఫరా చేసే విధానం, సబ్ స్టేషన్లో ఉపయోగించే పరికరాల పనితీరు వంటి అంశాలను విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మునీంద్ర, ఉపాధ్యాయులు సురేష్, గంగాధర, వృత్తి విద్య ట్రైనర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు విద్యుత్ రంగంపై ప్రాయోగిక అవగాహన పొందినట్లు నిర్వాహకులు తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com